కొల్లేరు గ్రామాల్లో వెలుగులు


కొల్లేరు రోడ్డుకు ఇరువైపులా పాతిన స్తంభాలు


గుడివాకలంకలో స్తంభాలు పాతుతున్న సిబ్బంది


నిర్మితమవుతున్న విద్యుత్ సబ్‌స్టేషన్

- గుడివాకలంకలో రూ.4.60 కోట్లతో సబ్‌స్టేషన్
- ప్రత్యేక విద్యుత్ లైన్లు

ఏలూరు రూరల్: ఏలూరు మండల కొల్లేరు గ్రామాల్లో వెలుగులు విరజిమ్మనున్నాయి. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రూ.4.60 కోట్లతో 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మిస్తోంది. ఇందుకోసం అవసరమైన విద్యుత్ లైన్ పనులు చకచకా ముందుకెళుతున్నాయి. కొద్దిరోజుల్లో సబ్‌స్టేషన్ ప్రారంభించి, 24 గంటలూ విద్యుత్ సరఫరా చేయనున్నారు. ఫలితంగా నివాసాలతో పాటు చేపల, రొయ్యల చెరువులకు సైతం నిరంతరాయంగా విద్యుత్ సరఫరా కానుంది.

సమస్యలకు చెక్

కోటేశ్వరదుర్గాపురం, మొండికోడు, గుడివాకలంక, కొక్కిరాయిలంక, ప్రత్తికోళ్లలంక, పైడిచింతపాడు, పెదయాగనమిల్లి, కలకుర్రు, కోమటిలంక గ్రామాల ప్రజలు విద్యుత్ సమస్యలతో అవస్థలు పడేవారు. వేసవికాలంలో విద్యుత్ కోతలు, వర్షాకాలం, వరదల సమయంలో అంధకారంతో ప్రజలు బిక్కు బిక్కుమంటూ కాలం గడపాల్సి వచ్చేంది. కొల్లేరు ప్రజల కష్టాలను గుర్తించిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సబ్‌స్టేషన్ ఏర్పాటుతో పాటు హైటెన్షన్ విద్యుత్ వైర్లు వేస్తున్నారు. గుడివాకలంక సబ్‌స్టేషన్ నుంచి నేరుగా కొల్లేరు గ్రామాలకు విద్యుత్ సరఫరా చేయనున్నారు. మరో నెలరోజుల్లో పనులు పూర్తికానున్నాయి.

జగనన్న కాలనీల్లో..

లంక గ్రామాల్లో రూపుదిద్దుకొంటోన్న జగనన్న కాలనీల్లో సైతం ప్రభుత్వం విద్యుత్ స్తంభాలు, లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నారు. పేదలు కట్టుకునే ఇళ్లకు ఉచితంగా విద్యుత్ మీటర్, సర్వీస్ వైర్, మీటర్, బోర్డు, ఎంసీబీ, ఎర్త్ వైర్ బిగిస్తున్నారు.

ఎమ్మెల్యే కృషి



కొల్లేరు గ్రామాల అభివృద్ధిలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి కృషి ఎంతో ఉంది. సబ్‌స్టేషన్ ఏర్పాటుకు అధికారుల ద్వారా ప్రభుత్వానికి నివేదిక పంపించారు. నిధులు మంజూరు చేయించారు. ఫలితంగా సబ్‌స్టేషన్ పనులు చకచకా జరిగిపోతున్నాయి. ఇవి పూర్తయితే విద్యుత్ సమస్యలు ఉండవు.

– ముంగర సంజీవ్‌కుమార్, పైడిచింతపాడు

సంతోషంగా ఉంది



గుడివాకలంకలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు హర్షణీయం. ఇది ప్రారంభమైతే కొల్లేరు గ్రామాలకు విద్యుత్ కష్టాలు తీరినట్టే. గతంలో చీటికి మాటికీ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడి చీకట్లో పడిగాపులు పడేవాళ్లం. ఏ అధికారికి ఫోన్ చేసి ఫలితం ఉండేది కాదు. ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి కృషికి కృతజ్ఞతలు.

– ముంగర తిమోతీ, పైడిచింతపాడు సర్పంచ్

క్లుప్తంగా

డిప్యూటీ కలెక్టర్ సంగీత్ మాధుర్‌కు అభినందన


కలెక్టర్ వె.ప్రసన్నవెంకటేష్‌కు మొక్కను అందజేస్తున్న సంగీత్ మాధుర్

ఏలూరు(మెట్రో): గ్రూప్–1 పరీక్షల్లో ఉత్తీర్ణులై రాష్ట్రంలోని మొదటి 10 ర్యాంకుల్లో ఒకరిగా నిలిచి 2023లో డిప్యూటీ కలెక్టర్‌గా నియమితులైన ఏలూరుకు చెందిన కానాల సంగీత్ మాధుర్‌ను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అభినందించారు. శుక్రవారం సంగీత్ మాధూర్ జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. జీవితంలో ఏదైనా సాధించాలనే తపన, పట్టుదలతోపాటు తగిన విధంగా శ్రమిస్తే లక్ష్యాన్ని చేరుకోవచ్చని మాధుర్ నిరూపించారని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. మాధుర్ వెంట వారి తండ్రి సీనియర్ న్యాయవాది కానాల రామకృష్ణారావు కూడా ఉన్నారు.

‘పీఎం విశ్వకర్మ’కు నమోదు చేసుకోండి


యేసుదాసు

ఏలూరు(మెట్రో): చేతి వృత్తుల ఉత్పాదక సామర్థ్యాన్ని, ఉత్పత్తుల నాణ్యతను మెరుగుపరచి, మార్కెట్ సదుపాయాన్ని విస్తృత పరిచే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ నెల 17 నుంచి పీఎం విశ్వకర్మ పథకాన్ని అమలు చేయనుందని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజరు పి.యేసుదాసు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాలు నిండి, పూర్వీకుల నుంచి కుటుంబ వృత్తిగా చేస్తున్న వడ్రంగి, కమ్మరి, స్వర్ణకారులు, శిల్పకారులు, చర్మకారులు, తాపీ పనివారు, నాయీబ్రాహ్మణులు, రజకులు, దర్జీలు, బుట్టల తయారీ, బొమ్మల తయారీ మొదలైన వారంతా అర్హులని పేర్కొన్నారు. వీరికి పీఎం విశ్వకర్మ సర్టిఫికేట్, ఐడీ కార్డు అందజేస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకొన్న వారికి 15 రోజుల శిక్షణ ఇస్తారని, ఈ కాలంలో రోజుకు రూ.500 స్టైఫండ్, రూ.15 వేలు విలువైన టూల్ కిట్స్ ఇస్తారని వివరించారు. అవసరమైన వారికి తొలి విడత రూ.1 లక్ష, రెండో విడత రూ.2 లక్షలు 5 శాతం వడ్డీతో రుణం మంజూరు చేస్తారని తెలిపారు. మార్కెటింగ్ సదుపాయం కూడా కల్పిస్తారని పేర్కొన్నారు. అర్హులంతా కామన్ సర్వీస్ సెంటర్లు (సీఎస్‌సీ), విలేజ్, వార్డు సచివాలయంలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

పాఠశాలలో ఎంఈవో తనిఖీ

దెందులూరు: ప్రభుత్వ లక్ష్యాల సాధనకు, విద్యాభివృద్ధికి, నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని దెందులూరు ఎంఈవో కే.అన్నమ్మ అన్నారు. శుక్రవారం దెందులూరు సెయింట్ మెరిస్ యూపీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం


సదస్సులో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాసరాజు

ఏలూరు రూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు వరమని ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై సర్పంచ్‌లు, ఎంపీటీసీ, అధికారుల అవగాహన కల్పించారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉంటే రాష్ట్రం అభివృద్ధి బాట పడుతుందన్నారు. దీన్ని గుర్తించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కృషి చేయాలని కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న వార్ని శిబిరానికి తీసుకొచ్చేందుకు మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. పీహెచ్‌సీ వైద్యుడు ఆనంద్ మాట్లాడుతూ ఈ నెల 30 నుంచి అక్టోబర్ 19 వరకు మండలంలోని 9 సచివాలయ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటుచేస్తామని చెప్పారు. ప్రతి శిబిరంలో నలుగురు డాక్టర్లు వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉంటారని తెలిపారు. మెరుగైన వైద్యం అవసరమైతే జిల్లా కేంద్ర ఆసుపత్రులకు తరలిస్తామన్నారు. తొలుత వలంటీర్లు, ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి అనారోగ్యంతో బాధపడుతున్న రోగులను గుర్తిస్తారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ఆయుష్మాన్ భవ పథకంలో రోగుల పేర్లు నమోదు చేస్తామన్నారు. తద్వారా రోగులు రూ.5 లక్షల ఆరోగ్య బీమా పొందవచ్చని వివరించారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ వై.సుజాత పర్యవేక్షణలో నిర్వహించిన ఈ సదస్సులో మండల విద్యాశాఖాధికారులు, వైఎస్సార్ సీపీ నాయకుడు మండల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

‘పీఎం విశ్వకర్మ యోజన’పై అగాహన


చిట్టియ్యను సత్కరిస్తున్న డీఎస్‌డీఓ సుధాకర్, బీసీ సంఘాల నాయకులు

ఏలూరు (టూటౌన్): పీఎం విశ్వకర్మయోజన పథకాన్ని చేతివృత్తిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి డీఎస్‌డీఓ ఘంటా సుధాకర్ అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం, నాయీబ్రాహ్మణ సేవా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో పీఎం విశ్వకర్మ యోజన పథకంపై శుక్రవారం స్థానిక టూటౌన్‌లోని సంఘ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఈ నెల 17న దేశవ్యాప్తంగా పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రారంభిస్తున్నారని, ఈ పథకంలో 18 రకాల చేతివృత్తిదారులకు ఉపయోగపడే కార్యక్రమాలను రూపొందించారని వివరించారు. శిక్షణతో పాటు స్టైఫండ్, అనంతరం తక్కువ వడ్డీకి రుణం ఇస్తారని చెప్పారు. పథకం విధి విధానాలను వివరించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఏలూరు అర్బన్ జిల్లా అధ్యక్షుడు లక్కోజు రాజగోపాలచారి మాట్లాడుతూ ఈ పథకం కోసం గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. నాయీ బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షుడు పరిటాల వీరాస్వామి మాట్లాడుతూ తమ సామాజిక వర్గానికి చెందిన సిద్దవటం యానాదయ్యకు టీటీడీ బోర్డు సభ్యుత్వం కల్పించటం పట్ల సీఎం జగన్, ఎమ్మెల్యే ఆళ్ల నానిలకు ధన్యవాదాలు తెలిపారు. నాయీబ్రాహ్మణ సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి కింజంగి రాజు మాట్లాడుతూ నాయీబ్రాహ్మణులకు అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్న సీఎం జగన్‌కు, ఎమ్మెల్యే ఆళ్లనానిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంజినీర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సీనియర్ బీసీ ఇంజినీరు కొప్పాక చిట్టియ్యను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తూర్పు కాపు సంఘం అధ్యక్షుడు అబ్బిరెడ్డి రంగ ముత్యాలు, చందనాడ నందేశ్వరరావు, సురవపు రాము, ఎదలాడ నాని, పొన్నాడ మురళి, గడియల జయబాబు, వృద్దవల్లి కిషోర్ పాల్గొన్నారు.

ఏపీఎన్‌జీవోస్ నాయకుల కృతజ్ఞతలు


కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఏపీఎన్‌జీవోస్ నాయకులు

ఏలూరు(మెట్రో): కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌కు ఏపీఎన్‌జీవోస్ అసోసియేషన్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఏలూరు కలెక్టరేట్‌లో నిర్వహించిన ఎంప్లాయిస్ గ్రీవెన్స్‌లో కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్‌ని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్, కార్యదర్శి నెరుసు రామారావు, శ్రీధర్‌రాజు తదితరులు కలిశారు. నిత్యం ఎంప్లాయిస్ పాల్గొనే ఇండోర్ స్టేడియంలో ఉన్న షటిల్ కోర్ట్ పునరుద్ధరణకు రూ.22.30 లక్షలు సాప్ ద్వారా మంజూరు చేసిన, ఈహెచ్‌ఎస్ ద్వారా ఉద్యోగులకు ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఈహెచ్‌ఎస్ ఓపీ వార్డు మంజూరు చేసిన కలెక్టర్‌కు ఎన్జీవోస్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగుల సమస్యలు నేరుగా తన వద్దకు తీసుకొచ్చిన వెంటనే పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారని ఎన్జీవోస్ నాయకులు తెలిపారు.

ఇంజినీర్లు ప్రగతికి రూపశిల్పులు


సూరత్ తేజను సన్మానిస్తున్న లయన్స్ ప్రతినిధులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఇంజినీర్లు ప్రగతికి రూపశిల్పులని, వారు అంకితభావంతో చేసే ఆవిష్కరణలు మెరుగైన రేపటికి పునాదులని ఏలూరు గైనార్కీ లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు వేమా జ్యోతి పేర్కొన్నారు. ఇంజినీర్స్ డే సందర్భంగా నగరానికి చెందిన ప్రముఖ ఇంజినీర్ సూరత్ తేజను ఆయన కార్యాలయంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గైనార్కీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కె.మోక్షలక్ష్మీ కుమారి, కోశాధికారి ఎం.రాధికా రాణి పాల్గొన్నారు.

ప్రాధాన్యత భవనాలు వెంటనే పూర్తి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

ఏలూరు(మెట్రో): ప్రాధాన్యత భవన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అధికారులను ఆదేశించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ప్రాధాన్యత భవనాల నిర్మాణ పనులపై అధికారులతో ఆమె సమీక్షించారు. ప్రభుత్వ సేవలను గ్రామాల్లో ప్రజల వద్దకు తీసుకువెళ్లేందుకు గ్రామ/వార్డ్ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లకు సొంత భవనాలను ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు. వీటిని సెప్టెంబర్ 15లోగా పూర్తి చేయాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆదేశాలిచ్చారని, సకాలంలో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఇంజినీర్స్ డే సందర్భంగా భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సమావేశంలో ఆర్డీఓ ఎస్ఎస్‌కే ఖాజావలి, డీఎల్‌డీఓ రమణ, పంచాయతీ రాజ్ శాఖ ఇంజినీర్లు, కాంట్రాక్టు ఏజెన్సీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పేషెంట్ హక్కులను పరిరక్షించాలి



వరల్డ్ పేషెంట్స్ డే సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ మోహన్

ఏలూరు రూరల్: అనారోగ్యంతో బాధపడుతోన్న పేషెంట్ హక్కులను సంరక్షించాల్సిన బాధ్యత ఆసుపత్రి యాజమాన్యాలు, వైద్యులు, సిబ్బందిపై ఉందని ప్రముఖ వైద్యుడు ఏవీఆర్ మోహన్ అన్నారు. వరల్డ్ పేషెంట్స్ డే సందర్భంగా శుక్రవారం అల్లూరిసీతారామరాజు అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ (ఆశ్రం) కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పేషెంట్స్ మనోభావాలు దెబ్బతినకుండా సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ఆశ్రం డైరక్టర్ కె.అంజిరెడ్డి మాట్లాడుతూ పేషెంట్, డాక్టర్ మధ్య ఉన్న సంబంధాన్ని వివరించారు. తొలుత కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, సీఈఓ కె.హనుమంతురావు తదితరులు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆశ్రం వైద్యులు, మెడికల్ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో అనర్థాలు

దెందులూరు: నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో శనివారం కొవ్వలిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని ఏలూరు జోనల్ కోఆర్డినేటర్ డీ.రజిత అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంతో శారీరక, మానసిక దుష్ప్రభావాలు, సమాజంలో జరిగే అనర్థాలు, యువతపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని వైద్యులు, అతిథులు వివరిస్తారని రజిత పేర్కొన్నారు.

ఘనంగా ఇంజినీర్స్ దినోత్సవం


ఏవీఆర్ విజ్ఞాన కేంద్రంలో విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్సీ సాబ్జి


సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో రిటైర్డ్ ఎస్ఈ కృష్ణమోహన్‌ను సత్కరిస్తున్న దృశ్యం

ఏలూరు (టూటౌన్): ఇంజినీర్లు దేశ ప్రగతి నిర్మాతలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి అన్నారు. పవరుపేటలోని ఏవీఆర్ విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ఇంజినీర్స్ డే కార్యక్రమంలో ఆయన పాల్గొన్ని మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎం:సుజయ్ కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విజ్ఞాన కేంద్రం చైర్మన్ ఆలపాటి నాగేశ్వరరావు, కార్యదర్శి గుడిపాటి నరసింహారావు, విజీఎంవీఆర్ కృష్ణారావు, కూచిపూడి సత్యనారాయణ, కేసీహెచ్ చంద్ర శేఖర్, వి.సురేష్, మేతర అజయ్ బాబు, జి.శారద, వి.టాగూర్‌రాజా, డి.గణేష్, ఎం.ఇస్సాక్ తదితరులు పాల్గొన్నారు.

- టీటీడీ కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న వయోవృద్ధుల సంక్షేమ సంఘం కార్యాలయంలో ఇంజినీర్లు విశ్వేశ్వరయ్య, సర్ ఆర్థర్ కాటన్, కేఎల్ రావు చిత్ర పటాలను పూలమాలలతో అలంకరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ సూపరింటెండెంట్ ఇంజినీరు (ఏపీఎస్ఈబీ) వి.కృష్ణమోహన్‌రావు, రిటైర్డ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఇరిగేషన్) వై.శ్రీరామమూర్తిలను ఘనంగా సత్కరించారు. సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ప్రసాద్ హనుమంతరావు, శివరామకృష్ణారావు, రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ జగన్నాథరాజు, రిటైర్డ్ ఇంజినీర్లు నెక్కంటి రామచంద్రరావు, టి.రామకృష్ణారావు, క్వాలిటీ కంట్రోల్ డిఈ డి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బాలల రక్షణకు సహాయ వాణి 1098

పెదవేగి : బాలలు ఆపదలో ఉంటే సహాయ వాణి 1098 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సోషల్ వర్కర్ పి మమతాశ్రీ అన్నారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఇన్‌చార్జి అధికారి, జిల్లా బాలల సంరక్షణ యూనిట్ అధికారి సీహెచ్ సూర్య చక్రవేణి ఆదేశాలతో పాఠశాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. విజయరాయి జెడ్పీ ఉన్నత పాఠశాలోబాలల హక్కులు, చట్టాలు, సంక్షేమ పథకాలు, దిశ వన్ స్టాప్ సెంటర్‌లో అందిస్తున్న సేవలను విద్యార్థులకు వివరించారు. దిశ కౌన్సిలర్ ధనలక్ష్మి, మహిళా సంరక్షణ కార్యదర్శి పి.సునీత, హెచ్‌ఎం యంవీ రమణ పాల్గొన్నారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	26
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	34
ఏలూరు – బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	38
ఏలూరు – తిరుపతి(ఇంద్ర)	19.00	24

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్‌ఈఎల్	21.45	4820	12
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	24
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	30
ఏలూరు –జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4804	27
ఏలూరు – జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	21
ఏలూరు –ఈసీఐఎల్	22.30	4814	10
ఏలూరు –తిరుపతి	16.00	4830	29
ఏలూరు – విశాఖపట్నం	12.00	4840	రద్దు

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర		
టమాటాలు	18	అరటి కాయ (1)	07-10
వంకాయలు (గులాబీ)	20	చిక్కుడు కాయలు	70
వంకాయలు (కాంతులు)	30	చామదుంపలు	40
వంకాయలు (తెలుపు)	40	ములక్కాడలు	04-06
బెండకాయలు	20	కంద	40
పచ్చిమిర్చి	40	బీట్‌రూట్	36
కాకర కాయలు	20-24	కీరా దోస	40
బీరకాయలు	30	ఫ్రెంచ్‌బీన్స్	90
క్యాబేజీ	24	అల్లం	110-220
క్యారెట్	36-44	కొత్తిమీర (కట్ట)	30
దొండకాయలు	18	పాలకూర	10
బంగాళదుంపలు	26	చుక్కకూర	10
ఉల్లిపాయలు	30	తోటకూర	10
గోరుచిక్కుడు	36	గోంగూర	06
దోసకాయలు	26-32	పుదీనా	05
ఆనబకాయ (1)	10-15	క్యాప్సికమ్	60
పొట్లకాయ(1)	20-25	చిలకడదుంప	50
		నిమ్మకాయలు (డజను)	--

ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాలి



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య

ఏలూరు (టూటౌన్): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రంలో మోదీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ఆరోపించారు. స్థానిక స్ఫూర్తి భవన్‌లో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) ఏలూరు జిల్లా సమితి సమావేశం జిల్లా అధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. కృష్ణ చైతన్య మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, దళిత సంఘాల పోరాట ఫలితంగా 2005లో యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ఉపాధి హామీ పథకానికి మోదీ ప్రభుత్వం తొమ్మిదేళ్లుగా బడ్జెట్లో నిధుల కేటాయింపు తగ్గిస్తూ వస్తోందన్నారు. ఈ పథకాన్ని కాపాడుకొనేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బండి వెంకటేశ్వరరావు, సంఘం జిల్లా కార్యదర్శి కుంచే వసంతరావు మాట్లాడారు. సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు బోడ వజ్రం, జిల్లా నాయకులు గొలిమే బాలయేసు, కూరాకుల బాబూరావు, ముళ్ల గిరి, పొట్టేలు పెంటయ్య, జి.సత్యనారాయణ, సీహెచ్‌వీ రాజు, బుగ్గల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి సీఎం జగన్ అధిక ప్రాధాన్యత


జగనన్న ఆరోగ్య సురక్ష కరపత్రాలను విడుదల చేస్తున్న జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్

పెదపాడు: ప్రజారోగ్యానికి సీఎం జగన్ అధిక ప్రాధాన్యనిస్తూ, వారి ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని పెదపాడు మండల ప్రత్యేక అధికారి, డీపీఓ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. పెదపాడు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం పెదపాడు మండలంలోని ఆరోగ్యశాఖ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరి ఆరోగ్యం వివరాలు తెలుసుకుని, రోగులను గుర్తించి వైద్యం అందించేందుకే ఈ పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు చెప్పారు. ఎంపీపీ బత్తుల రత్నకుమారి ఎంపీడీవో ఎస్ నిర్మలజ్యోతి, ఎంఈఓ సబ్బితి నర్సింహమూర్తి, డీపీ రమణ, డాక్టరు పాల్, సీడీపీవో విజయలక్ష్మి, ఈఓ పీఆర్డీ సూర్యకుమార్, ఆరోగ్య సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.